మి ని క థ

# ముష్టి సిరి

జెనరల్‌గా మానవ జీవితం కొత్తదనాన్ని ఆశిస్తుంది. ఆ తనానికి అత్యుత్తమ విలువలను ఆపాదిస్తూ, తనను తానే తెగ పొగుడుకుంటూ, ధైర్యం చెప్పుకొంటూ, అభినందించుకొంటూ సాగిపోతూంది జడత్వంనుంచి, స్తబ్దతనుంచి, నిర్లిప్తత నుంచి, బయటపడే ప్రయత్నమే—మను గడకు మరో అర్థం!

కాని-ఇవాళ బిచ్చగాడు రేపు బిక్ష ఎత్త కూడదని, కనీసం ఏనాటికైనా ఆ పని మానాలని అనుకోవడంలేదు. వంశపారం పర్యంగా వృత్తి విద్యగా ప్రభుత్వ సదు పాయాలకూ, చట్టాలకూ అతీతంగా బిక్షా టన మన దేశంలో వేళ్ళు పాతుకొని నానా టికీ ఎందుకు ముమ్మరమౌతుందో ఒకతని ద్వారా తెలుసుకొన్నాను.

అతని పేరు ఊడెయ్య. ఊరు మా వూరే. నివాసం బస్‌స్టాండ్‌లో. బస్ స్టాండ్‌లో ఎవరేది మర్చిపోయినా, ఎవరికే అవసరం వచ్చినా, ఆదుకునే ఊడెయ్యంటే నాకు సానుభూతి. తను చేసిన అవసరా నికి ఖరీదు కడితే యమబాధ పడిపోతూ, "మీరు సాకుతున్న కుక్కని బాబూ, కూలీ నాకెందుకు" అంటూ అడుక్కోడానికే వెళ్తాడు. అతణ్ని కూలీగా మార్చాలని నేను ప్రయత్నించడం గమనించి "మీకు తెలీదు బాబూ, బిచ్చగాడు కూలికెగబడితే కూలోడిగతేంగాను? కూలోడు షావుకారు కాలేడుగదా? నాలా మానం సంపుకొని అడుక్కోలేడు. నన్నిట్టా బతకనియ్ బాబూ" అన్న ఊడెయ్యలోని వ తత్వం నాకు ముందుగా అర్థంకాలేద

ఎండల్లో, వానల్లో, చలిలో ఎప్పుడేనీ ఊడెయ్య వంటిమీద గోచిత వేరేదీ ఉంచుకోడు.

చలి ముమ్మరమైపోతుంటే, ఊడెం గుర్తొచ్చి, నేను తొడగడానికి యిష్టప ఓ షర్టూ పాంటూ యిచ్చేను.

ఊడెయ్య ముందు తీసుకోలేదు బలవంతంమీద తీసుకొన్నాడు. ఫ లేదు. రాత్రులందు కాస్తా వెచ్చగా-నగ్నం వుండేకంటే మేలేగదా? మరునాడు నా గయిదు రోజులు ఏదో ప్రయాణం ఊడెయ్యను చూళ్ళేదు తిరిగొచ్చేసరి ఊడెయ్య-నగ్నంగా కనబడేసరికి-వా రెండిచ్చుకోవాలనిపించింది

ఊడెయ్య నా కోపాన్ని పసిగ "నాకూ తెల్సుబాబూ. ఇయ్యాళా, రేపు బిచ్చగాళ్ళు. బిచ్చగాళ్ళగానే ఉండా ఉడాయిలాగూ, సొక్కా, లేస్కొంటే మారాజుల కడుపు తరుక్కుపోయేదెట్టా దానం చేసేదెట్టా అందగని, అద్గో, కుంటోడికిచ్చిన." అని చిర్నవ్వుతో చెప్పేడు.

చటుక్కున నాకో భావం స్ఫురించింది ఆదేమిటో చెప్తున్న ఏ ప్రియపాఠకు కైనా నే నిచ్చే బహూమతి బ్రతుకో బంగారు పంట.

—జాతశ్రీ